





# వార్త మిర్రర్


తెలుగు దినపత్రిక

ఆదివారం,
మార్చి 15,2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## మూసీ పేరుతో భూముల దోపిడీ కుట్ర

- లక్షన్నర కోట్ల ప్రణాళికపై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు
- వేలాది ఇళ్ల కూల్చివేతకు ప్రభుత్వం సిద్ధమవుతోందని విమర్శ
- 3,300 ఎకరాల విలువైన భూములపై కన్నేసినట్లు ఆరోపణ
- అవినీతి ప్రణాళికను అడ్డుకుంటామని హెచ్చరిక
- ఒక్క ఇల్లు కూల్చకుండా అభివృద్ధి చేశామని వ్యాఖ్య
- మూసీకి 16 వేల కోట్లే సరిపోతుందని స్పష్టం
- బాధితుల వెంట ఉంటామని కేటీఆర్ హామీ




హైదరాబాద్ : మూసీ సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భారీ భూములపై కన్నేసిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. లక్షన్నర కోట్ల రూపాయల అంచనాలతో వేలాది ఇళ్లను కూల్చివేసి పెద్ద స్థాయిలో భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. మూసీ అభివృద్ధికి తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, కానీ ప్రజల ఇళ్లను కూల్చివేసే విధానాన్ని మాత్రం అడ్డుకుంటామని స్పష్టం చేశారు. మూసీ పునరుద్ధరణపై నిర్వహించిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ సరైన ప్రణాళికలు లేకుండా ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. సామాజిక ప్రభావం, పర్యావరణ ప్రభావం వంటి అధ్యయనాలు చేయకుండా వేలాది ఇళ్లను కూల్చివేస్తామని చెప్పడం ప్రజల్లో భయాందోళనలు

(మిగతా 2వ పేజీలో)



# గల్ఫ్‌లో యుద్ధ గర్జన

### ఖర్గ్ దీవిపై అమెరికా బాంబుల వర్షం.. ఇరాన్ ప్రతీకారంగా క్షిపణులు, డ్రోన్ల దాడులు

### ఇజ్రాయెల్‌పై నిమిషాల్లో వెయ్యికిపైగా మిసైళ్లు.. యూఏఈ చమురు కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం

### హార్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు.. యుద్ధ నౌకల తరలింపు.. భూతల దాడుల దిశగా సన్నాహాలు

దుబాయ్/వాషింగ్టన్: పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఇరాన్‌కు ఆర్థికంగా కీలకమైన ఖర్గ్ దీవిపై అమెరికా భారీ స్థాయిలో వైమానిక దాడులు జరపగా, ప్రతీకారంగా ఇరాన్ గల్ఫ్ దేశాలు, ఇజ్రాయెల్‌పై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ప్రాంతమంతా ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలు ఉన్న ప్రాంతాల నుంచి పౌరులు వెంటనే వెళ్లిపోవాలని ఇరాన్ హెచ్చరించింది. మరోవైపు అమెరికా మరిన్ని యుద్ధ నౌకలను గల్ఫ్‌కు తరలిస్తూ భూతల దాడులకు కూడా సిద్ధమవుతోందనే సమాచారం వెలువడుతోంది.

#### 90 సైనిక లక్ష్యాల ధ్వంసం

ఇరాన్ చమురు ఎగుమతులకు కీలక కేంద్రంగా ఉన్న ఖర్గ్ దీవిపై అమెరికా సైన్యం భారీ దాడులు చేసింది. దీవిలో పదుల సంఖ్యలో పేలుళ్లు సంభవించినట్లు సమాచారం. మందుపాతరల నిల్వ కేంద్రాలు, క్షిపణి నిల్వ కేంద్రాలు, బంకర్లు సహా మొత్తం 90కి పైగా సైనిక లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు అమెరికా సైనిక కమాండ్ తెలిపింది. కీలక సైనిక స్థావరాలను పూర్తిగా నాశనం చేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అయితే చమురు ఎగుమతులకు

(మిగతా 2వ పేజీలో)

## బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

- దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమం
- ప్రజాసేవకోసం రాజకీయాల్లోకి రాక
- భారత రాజ్యాంగం వల్లే ఇది సాధ్యం
- ఢిల్లీలో జరిగిన షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో సీతక్క



**బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు.**

**న్యూఢిల్లీ :** ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా (మిగతా 2వ పేజీలో)



## తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

- కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు
- సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం
- ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష
- ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన

## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

- అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి
- తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి
- ఇంట్లో శవం...పరీక్ష హాలులో విద్యార్థి
- మెదక్ జిల్లాలో కంటతడిపెట్టించిన ఘటన
- గుండెపోటుతో ప్రభుత్వ టీచర్ మృతి

దుఃఖం దిగమింగుకుని కొడుకు పరీక్షకు హాజరు

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

- గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్
- దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి
- అసోం ఎన్నికల ప్రచారంలో
- ప్రధాని మోడీ విమర్శలు

**గౌహతి :** మధ్యప్రాచ్యరో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు

## బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

- కరీంనగర్ మహాలశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు
- స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక
- రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి
- కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ

**కరీంనగర్ :** కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు.

2లో





# అభాగ్యులకు అపన్న హస్తం అందించే గొప్ప సంస్థ కృష్ణ గోపాల్ సేవ సమితి

**- నిస్వార్థ సేవ హృదయానికి ఎంతో ప్రశాంతతను తృప్తిని కలిగిస్తుంది -**



**కపిల్ కుమార్ అగర్వాల్**

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి


కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాథ పిల్లల హాస్టల్‌లో అల్పాహారం ఏర్పాటు చేసింది, ఇందులో 250 మంది పిల్లలు పాల్గొన్నారు. సందర్భంగా సంస్థ అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అన్నదానం ఆకలిని తీర్చడమే కాకుండా అభాగ్యులకు అపర్ణ హస్తం అందించే ఒక గొప్ప సేవా కార్యక్రమాలు యజ్ఞం లాంటిదని అన్నారు, అనాథలకు భోజనం పెట్టడం ద్వారా లభించే ఆనందం, తృప్తి మాటల్లో వర్ణించలేనంత గొప్పదని అన్నారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, ఇతర సభ్యులు సునీల్ దారాడే, సురేష్ ధవాలే మరియు ఎం పవన్ ఈ సేవలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు దళిత జన సమితి వినతి పత్రం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 14 : రాష్ట్రంలో ఇండస్ట్రీ మరియు ఐటీ రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ సెక్రటేరియట్‌లో దళిత జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ యాదగిరి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మంత్రి శ్రీధర్ బాబును ఆయన ఛాంబర్‌లో కలిసి వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా బొజ్జ యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇండస్ట్రీ మరియు ఐటీ రంగాలు మరింతగా అభివృద్ధి చెందితే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఎంతో విలువైన చదువులు పూర్తిచేసిన యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమ రంగాన్ని అభివృద్ధి చేస్తే యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని, చిన్నా పెద్ద పరిశ్రమలకు యూనిట్‌కు సబ్సిడీతో పాటు బ్యాంకుల ద్వారా రూ.1 కోటి వరకు రుణం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిడి చెట్టి చంద్రమౌళి, కూనూరి కుమార్ గౌడ్, సిహెచ్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నా కన్న కొడుకు నెలవారి ఖర్చులకు ఇవ్వడం లేదు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 14జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ సురతాని రాజారెడ్డి 75 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీవో కార్యాలయం జగిత్యాల వారి సర్కులర్ ఉ నెం సి 1542/2022 తేదీ 15-04-2023 ను అనుసరించి సబ్ డివిజనల్ ట్రిబ్యునల్ వెల్ పెర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మరియు సబ్ డివిజనల్ అధికారి ఉత్తర్వును ఆయన పెద్ద కొడుకు పాటించడం లేదని తనకు ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వడం లేదని, నెలవారి మెయింటనెన్స్ డబ్బులు చెల్లించడం లేదని తను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని షుగర్, బీపీ, వయోభారంతో అనేక వ్యాధుల పాలవుతున్నానని అధికారులు ఇచ్చిన ఉత్తర్వు ను మండల స్థాయి అధికారులు తక్షణమే అమలు చేసి నాకు న్యాయం చేయాలని ఆయన మీడియా ముందు గోడు వెళ్ళబోసుకున్నారు. మందులకు దాదాపు పదివేల కు పైగా ఖర్చు అవుతుందని దానికి ఆర్థిక సహకారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైన అధికారులు స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఇటీవల జిల్లా అధికారులకు మరోసారి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఇట్టి అంశంపై ఆయన పెద్ద కొడుకు ను వివరణ కోరగా మా కుటుంబంలో అనేక సంవత్సరాల నుండి రావలసిన ఆస్తుల పంపకం పెండింగ్ లో ఉంది అని, ఆస్తులు పంపకాలు జరిపితే అధికారులు చెప్పినట్లు మా తండ్రి కి మెయింటెనెన్స్ చెల్లించుటకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.

## బాలికలకు హెచ్పీవీ టీకాలను వేయించాలి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 15

సెర్వికల్ క్యాన్సర్ రాకుండా నివారణకు ముందస్తుగా 13 ఏళ్ల బాలికలకు హెచ్ పీవీ టీకాలను తప్పనిసరిగా వేయించాలని, జిల్లాలోని కోరుట్ల, మేటపల్లి, రాయికల్ ,ధర్మపురి, జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో వేస్తారని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున రాయికల్ సామాజిక ఆరోగ్య కేంద్రం లో ఆయన టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు...



## ధావన్ పెల్లి పోచమ్మ ఆలయానికి రేకులు వితరణ చేసిన దాతలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం దావన్ పెల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయం ముందు నీడ లేకపోవడం తో పోచమ్మ తల్లి కి మొక్కులు చెల్లించుకునే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దాతలు మాలవత్ వెంకటేష్ శ్రీ వెంకటేశ్వర దస్తవేజులేఖరి రాయికల్ ఎర్ర రాజేశం అండ్ సన్ బట్టల దుకాణం రాయికల్ భూక్య తిరుపతి లు పోచమ్మ దేవాలయం ముందర రేకులు వెయ్యడానికి ముందుకు వచ్చారు. అవసరమైన రేకులను విరాళంగా అందించారు. వీరి దాతృత్వ స్వభావాన్ని దావన్ పెల్లి గ్రామస్తులతో పాటు గ్రామ సర్పంచ్ మాలవత్ ప్రసాద్, వార్డు సభ్యులు పలువురు అభినందించారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ భారతి నారీ శక్తి పురస్కారాలు ప్రదానం

**..... గ్రామ భారతి మూలం సంతకు మంచి స్పందన**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చ్ 14...మహిళలు, రైతులు, ప్రకృతి, గోమాత మరియు సమాజ ఆరోగ్య రక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న 21వ "మూలం సంత"లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భారతి అధ్యక్షులు, మూలం సంత రూపకర్తగా పేరుగాంచిన మోటూరి సూర్యకళ ముఖ్య పాత్ర పోషించారు. రైతుల అక్కయ్యగా ప్రసిద్ధి చెందిన ఆమె ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజికవేత్త యమునా పాఠక్ హాజరయ్యారు. అలాగే సక్సెస్ మంత్ర ఉదయశ్రీ పటేల్, సిఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హేమ, జ్యోతి పాల్గొన్నారు. సంతలో స్టాళ్లు నిర్వహిస్తున్న 60కి పైగా మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.ప్రతిష్టాత్మకమైన గ్రామ భారతి నారీ శక్తి పురస్కారంను విజయా హెల్దీ ఫుడ్స్ అధినేత ఈగ విజయలక్ష్మీ అందుకున్నారు. అలాగే మాస్టర్ చెఫ్ పోటీల్లో రెండవ విజేతగా నిలిచిన మంచిర్యాల జిల్లాకు చెందిన రైతు రాచకొండ చందన మరియు ఆమె కుమార్తె రాచకొండ సాయి శ్రీలకు కూడా ప్రత్యేక సత్కారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ భారతి అధ్యక్షులు సూర్యకళ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి మూలం సంత వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. రైతుల ఉత్పత్తులకు సరైన వేదిక కల్పించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.ముఖ్య అతిథి యమునా పాఠక్ మాట్లాడుతూ గ్రామ భారతి చేపడుతున్న కార్యక్రమాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. తాను చేపట్టిన "మన గుడి మన బలం" కార్యక్రమంలో భాగంగా దేవాలయాల్లో ధూపం, దీపం, నైవేద్యం కోసం అవసరమైన వస్తువులను మూలం సంతలోని రైతుల వద్ద నుంచే కొనుగోలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా వ్యాపారులు, రైతులు, గ్రామ భారతి కార్యకర్తలు మరియు పలువురు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

# ఓయూ లో ముగిసిన 'బ్లిట్జ్‌క్రిగ్2026' వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 14 : ఉస్మానియా విశ్వవిద్యాలయ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వార్షిక మేనేజ్మెంట్ ఫెస్ట్ 'బ్లిట్జ్‌క్రిగ్2026' శనివారం ఘనంగా ముగిసింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆడిటోరియంలో జరిగిన ఈ ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వ్యాపార ప్రపంచంలో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ఆవిష్కరణలు, వ్యూహాత్మక ఆలోచనా విధానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువ మేనేజ్మెంట్ గ్రాడ్యుయేట్లు వ్యవస్థాపక నైపుణ్యాలు, నైతిక నాయకత్వంపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు.డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్మెంట్,ప్రొఫెసర్ డి. శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థుల్లో నిర్వహణ సామర్థ్యాలను పెంపొందించడంలో ఇటువంటి విద్యాపరమైన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అధ్యక్ష ప్రసంగంలో తెలిపారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్ ఈ ఫెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. ఎంబీఏ కాలేజ్ హెడ్ప్రొఫెసర్ వై. జహంగీర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ సృజనాత్మకతను, విశ్లేషణాత్మక ఆలోచనలను ప్రదర్శించడానికి 'బ్లిట్జ్‌క్రిగ్' ఒక వేదికగా నిలుస్తుందని ఈ కార్యక్రమ కన్వీనర్‌గా ఆయన వివరించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లోని నాయకత్వ ప్రతిభను, వ్యూహాత్మక నైపుణ్యాలను ఈ వేడుక ప్రతిబింబించింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్సులు ఉర్రూతలూగించింది. కార్యక్రమానికి సహకరించిన పలువురు స్పాన్సర్స్ ను ప్రొఫెసర్ జహంగీర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ జి. విద్యాసాగర్ రావు, సీనియర్ ప్రొఫెసర్ పి. వెంకటయ్య, ప్రొఫెసర్ స్మితా సంబ్రాని, ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ వి. సమున్నత, ఒకాంబా ట్రెజరర్ డాక్టర్ మారం శ్రీనివాస్, స్టూడెంట్ కన్వీనర్స్ ఫయాజ్ జై తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల విద్యార్థులు, అతిథులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి కార్యదర్శి వి.మాధవి లత



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 14

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి వి.మాధవి లత చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించి,చౌటుప్పల్ మండల కేంద్రంలోని పోలీసు యంత్రాంగముతో చౌటుప్పల్ కోర్టు హాలులో సమావేశం చేయడం జరిగింది. మాట్లాడుతూ ఈనెల మార్చిలో 28వ తేది శనివారం రోజున నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికై తగిన చర్యలు తీసుకోవాలని, చౌటుప్పల్ కోర్టు పరిధిలో అత్యధిక కేసులు పెండింగులో ఉన్నందున అధిక మొత్తములో రాజీ పడదగు కేసులును పరిష్కరించేలా పోలీసు పూర్తి సహకారం అందచేయాలని, దీనికై ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి రాజీకి ఆమోదయోగ్యమైన అన్ని కేసులలో లోక్ అదాలత్ నోటీసులు అందించేలా చర్యలు తీసుకోవాలని, ప్రి సిట్టింగ్స్ ద్వారా కేసులలోని ఇరుపక్షాల మధ్య రాజి కుదిరించవచ్చని, ఈ వెసులుబాటును కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఈ లోక్ అదాలత్ నిర్వహణపై కోర్టు పరిధిలోని ప్రతీ మారుమూల గ్రామములో ప్రజలకు సమాచారం అందేలా, వారిని చైతన్య పరిచేవిదంగా తగిన ప్రచారం చేయాలని అన్నారు. ఈ లోక్ అదాలత్ నిర్వహణను నిరంతరం శ్రీ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు పర్యవేక్షిస్తూ తగిన సూచనలు అందచేస్తున్నారని, ఈ లోక్ అదాలత్ ద్వారా అధిక కేసుల పెండింగును తగ్గించటమే కాకుండా సంఘంలో ప్రజలు స్నేహ పూర్వక వాతారణం పెరుగుతుందని తెలిపి జాతీయ లోక్ అదాలత్ 28.3.2026 దాకా ప్రతీ రోజు కక్షిదారులు తమ కేసులును పరిష్కారం చేసుకునేలా వెసులుబాటు ఉంటుందని అన్నారు. ఈ సమావేశములో పాల్గొన్న పోలీసువారికి తగిన సూచనలు చేసారు. ఈ కార్యాక్రమములో చౌటుప్పల్ డి. ఎస్. పి మధుసూధన్, చౌటుప్పల్ సి ఐ మన్మధకుమార్, నారాయణపూర్ సి.ఐ రాములు, ఎక్సైజ్ సి. ఐ బాలోజీ నాయక్,ఎస్. ఐలు,ట్రాఫిక్ మరియు పోలీసు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# గోవిందపురంలో డ్రైనేజీ మరమ్మత్తు పనులకు శ్రీకారం

**.......ర్యాల అడవయ్య యాదవ్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ర్యాల రాజేందర్ యాదవ్ చేత ప్రారంభం బస్తివాసుల సత్కారం**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 14:

మెట్టుగూడ డివిజన్ పరిధిలోని గోవిందపురం బస్తీలో చాలా కాలంగా నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. ర్యాల అడవయ్య యాదవ్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ర్యాల రాజేందర్ యాదవ్ శనివారం డ్రైనేజీ మరమ్మత్తు పనులను ప్రారంభించారు.గోవిందపురం బస్తీలో డ్రైనేజీ సమస్య గత కొంతకాలంగా తీవ్రంగా ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ బస్తివాసులు ర్యాల రాజేందర్ యాదవ్‌ను సంప్రదించగా, వారి విన్నపాన్ని సానుకూలంగా స్వీకరించిన ఆయన మూడు రోజుల క్రితమే డ్రైనేజీ మరమ్మత్తు పనుల కోసం తన సొంత నిధులను అందజేశారు.ఆ నిధులతో చేపట్టిన పనులను శనివారం స్వయంగా బస్తీకి చేరుకుని స్థానిక ప్రజల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తివాసులు, మహిళలు ర్యాల రాజేందర్ యాదవ్‌కు ఘనంగా సత్కారం నిర్వహించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తాను ఎప్పుడూ ముందుంటానని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవిందపురం బస్తీ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానికులు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నందుకు ర్యాల రాజేందర్ యాదవ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



# రాయికల్ మున్సిపల్ చైర్మన్‌కు రాజ్యాంగ పీఠిక అందజేత



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 14

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన కట్కశీ రవీందర్ ని మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా 'సంవిధాన్ మిత్ర ఆర్గనైజేషన్' వ్యవస్థాపకులు శ్రీపతి పవన్, శ్రీపతి లక్ష్మీనారాయణ కలిసి మున్సిపల్ చైర్మన్ కట్కశీ రవీందర్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠిక ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన భారత రాజ్యాంగ పీఠికలోని సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి మూలాలను స్థానిక పాలనలో ఆచరణలో పెట్టాలని కోరారు. ప్రతి వర్గానికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందేలా మున్సిపల్ పాలన సాగించాలని సూచించారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక సదుపాయాల విస్తరణ, యువత, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ పీఠికలోని ఆశయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని కూడా కోరారు. మున్సిపల్ చైర్మన్ కట్కశీ రవీందర్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలకు అనుగుణంగా పారదర్శకంగా పనిచేస్తూ ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇస్తానని, పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# ముస్లిం బంధుమిత్రులకు ప్రజా ప్రభుత్వ కానుకలు (తోఫా ) పంపిణీ

**ముస్లిం, మైనార్టీ సోదరులకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి**

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి**

ఎల్బీనగర్, 14 మార్చి ఎల్. బి నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముస్లిం బంధు మిత్రులకు రంజాన్ పండుగ కానుకలు శనివారం మన్సూరాబాద్ లోని జక్కిడి ప్రభాకర్ రెడ్డి నివాసంలో పేద ముస్లిం సోదరులకు, మహిళ సోదరీ మణులకు కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజా ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాష్ట్రంలో మరిన్ని పథకాలు ముస్లిం సోదరులకు చేరువయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.నియోజకవర్గం లోని ప్రతి ముస్లిం కుటుంబానికి బంధుమిత్రుని లాగా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్యాంచరణ్ రెడ్డి, యరమల రామచంద్రా రెడ్డి, కర్మాన్ ఘాట్ ఆంజనేయస్వామి ఆలయ డైరెక్టర్ లు విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్, జక్కిడి సత్య తేజ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం నరసింహారెడ్డి, పృథ్వీరాజ్, విట్టల్ రెడ్డి గారు, శ్యామల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గిరి స్వామి, ఎర్ర మహేందర్, సుక్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# నాగిరెడ్డిపల్లి తండాలో సిసి రోడ్డు నిర్మాణం కోసం ఎంపీ నిధులచే 5 లక్షల నిధులు మంజూరు

**సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్ సిద్ధూజు మాధవాచారి**

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి

మహేశ్వరం మండలంలోని నాగిరెడ్డిపల్లి తండా లో పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ నిధులచే సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. తండా అభివృద్ధి కోసం ఎంపీ రూ.5 లక్షలు మంజూరు చేయడం జరిగింది. సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ సిద్ధోజు మాధవాచారి ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కె పార్వతలరాజు, బీజేపీ మండల గిరిజన మోర్చా నాయకులు ఆంగోత్ కృష్ణ నాయక్. జిల్లా గిరిజన మోర్చా నాయకులు కిషన్, బీజేపీ మండల మాజీ ఉపఅధ్యక్షులు చెన్నారెడ్డి, మాధవ్ మండల దళిత మోర్చా అధ్యక్షులు కదల కుమార్ వార్డ్ సభ్యులు. అంగోత్ రాజేష్ నాయక్ ,మరియు అభినందన్ మాజీ వార్డ్ సభ్యులు, , మిద్దె శివ రెడ్డి, సురేందర్ చారి, టి కృష్ణ,అంగోత్ మోతి, ఏ మాల్యా,ఉష, వల్య, ఎస్ కిషన్, శ్రీకాంత్, ఎస్ రవి, ఏ నవీన్ తదితరులు పాల్గొన్నారు.మా నాగిరెడ్డి పల్లి తండాకు సీసీ రోడ్ మంజూరు ఇచ్చిన మన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి. నాగిరెడ్డి పల్లి గ్రామ మరియు తండా ప్రజల అందరి తరుపున ధన్యవాదములు.





# ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

**బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

కల్వకుర్తి ఊర్కొండ,మార్చి 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- ప్రజల సౌకర్యార్థం రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె. అరుణ నిధుల నుండి మంజూరైన నూతన సీసీ రోడ్డు పనులకు బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఘనంగా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ అరుణ గ్రామాల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని కొనియాడారు. అందులో భాగంగానే ఊర్కొండపేట గ్రామంలోని ప్రజల రవాణా సౌకర్యార్థం 20 లక్షల రూపాయల ఎంపీ నిధులను కేటాయించారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్,ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు,వార్డు సభ్యులు రామాంజనేయులు, బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్, నాయకులు అమరచింతల శ్రీనివాసులు,లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి,ఇతర కార్య కర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు సమక్షంలో బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**- బిజెపి ని అధికారంలోకి తీసుక రావడమె నా లక్ష్యం..ఒంటేరు నరసింహ రెడ్డి**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 14 : మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ జిల్లెలగూడ డివిజన్కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కాలనీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఒంటేరు నరసింహా రెడ్డి , ఫెడరేషన్ సభ్యులు మరియు వివిధ కాలనీవాసులు కలిసి బీజేపీ క్లస్టర్-2 అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్ , మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ అంజి రెడ్డి రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు బిజెపి రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ఒంటేరు నరసింహ రెడ్డి కి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంపై దేశవ్యాప్తంగా ఉన్న విశ్వాసంతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి చేస్తున్న రాజీలేని పోరాటం ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తున్న భారతీయ జనతా పార్టీ పట్ల వివిధ వర్గాల ప్రజలు ఆసక్తి చూపుతున్నారని నేడు మహేశ్వరం నియోజకవర్గం నుండి ఇంత భారీ ఎత్తున పార్టీలో చేరడం శుభ పరిణామమని రాబోయే రోజుల్లో మహేశ్వరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీఎస్ సుభాష్ అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు శంకర్ రెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, క్లస్టర్-1 అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్ కీసర హరినాథ్ రెడ్డి, గౌరీ శంకర్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, బిజెపి ప్రధాన కార్యదర్శి సిద్ధాల శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్, మహిళా మోర్చా నాయకురాలు రజిని తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్స్ సంక్షేమం వారి సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి

**నూతన సీనియర్ సిటిజన్స్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

ఎల్బీనగర్ 14 మార్చి సీనియర్ సిటిజన్స్ అనుభవాలు సమాజానికి ఎంతో అవసరమని, వారిని మనం గౌరవించు కోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బి.యన్.రెడ్డి నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్స్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమాజ వికాసంలో భాగస్వాములు కావాలని సూచించారు. నేటి తరానికి జీవిత సత్యాలను తమ అనుభవాలను వివరించాలన్నారు. సీనియర్ సిటిజెన్ల సంక్షేమానికి తాము కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి,సభ్యులు మంగపతి రావు, కాలనీ జనరల్ సెక్రటరీ ధనరాజ్, జాయింట్ సెక్రటరీ గుర్రం రవీందర్ రెడ్డి, కల్చరల్ సెక్రటరీ శ్రీనివాస్, ఎస్ కే డి నగర్ గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, అధ్యక్షులు అమరేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అనిల్ చౌదరి, మాధవరం నరసింహారావు, ముద్దగౌని సతీష్ గౌడ్, గంగం శివశంకర్, కొంగర మహేష్, పార్టీ యూత్ అధ్యక్షులు రాఘవేందర్ రావు, సంతోష్ రావు, గగన్, బోయపల్లి శ్రీకాంత్ రెడ్డి, ప్రకాష్, అమర్థ్య రెడ్డి పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే నరేంద్ర మోడీ ప్రభుత్వ లక్ష్యం -ఆంగోత్ కృష్ణా నాయక్

**- దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ డబ్బులు జమ**

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి మార్చి 14

దేశవ్యాప్తంగా పీఎం కిసాన్ పథకం కింద 22వ విడత నిధులను ప్రధాని మోదీ విడుదల చేశారని మహేశ్వరం మండలం బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షులు ఆంగోత్ కృష్ణా నాయక్ తెలిపారు. రైతులకు స్థిరమైన ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లో జమయ్యాయి. 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18,640 కోట్లు జమ చేసింది కేంద్ర ప్రభుత్వం అని అన్నారు.







## హోప్ ఫౌండేషన్ సేవలు భేష్....

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు.

చందానగర్ వార్త మిర్రర్ : హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు అన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 175వ వారం అన్న ప్రసాద కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు, యువనాయకులు మిరియాల ప్రీతమ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా రాఘవ్ రావు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ కొండ విజయ్ కుమార్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో కనువిందు చేస్తున్న హస్తకళలు..

కొండాపూర్ వార్త మిర్రర్ :

శిల్పారామం మాదాపూర్ లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణ లో గాంధీ శిల్ప బజార్ హస్తకళా ఉత్పత్తుల ఎక్సహిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటుంది. బాతిక్ పెయింటింగ్, కలంకారీ పెయింటింగ్, మధుబని పెయింటింగ్, టెర్రకోట జ్యువలరీ, వెదురు బుట్టలు, మరిఎన్నో హస్తకళా ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నవి. శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కుమారి ఇంద్రాణి మరియు ఉదయ్ కృష్ణ తమ కూచిపూడి నృత్య ప్రదర్శనలో నటేశ కౌతం, కామాక్షి స్తుతి, కొలువైతివారంగా సాయి మరియు మరకతమణిమయ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. భరతనాట్య ప్రదర్శనలో శ్రీమతి రమ్య ప్రదీప్, డాక్టర్ ఆనంద్ మీనన్, శారణ్య లు తమ భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, అర్ధనారీశ్వర అష్టకం, ఆంజనేయ కీర్తనం, అన్నమయ్య కృతి, దేవి స్తుతి మరియు అభంగ్ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు శ్రీమతి చైతన్య కుసుమ ప్రియ ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.




## రోడ్డు భద్రతపై పోలీసుల దృష్టి.. డ్రైవర్లకు అవగాహన...

మాదాపూర్ వార్త మిర్రర్ : నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మాధాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ లో నీ 100 ఫీట్ జంక్షన్ లో శనివారం నాడు డ్రైవర్లు, ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ.. వేగ నియంత్రణ, లేన్ క్రమశిక్షణ, రోడ్డు ప్రమాదాలకు దారితీసే నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదాలు, మొబైల్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, సీట్‌బెల్ట్‌హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై వివరించారు. పాదచారులు, ఇతర వాహనదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిస్తూ రక్షణాత్మక డ్రైవింగ్ ద్వారా ప్రాణనష్టం తగ్గించవచ్చని పోలీసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎచ్ ఓ శ్రీధర్ కుమార్, ఎస్ ఐ లు టీవీ రావు, రాములు తదితరా సిబంది పాల్గొన్నారు.



## శ్రీలత దావన్ రచించిన 'నిశ్శబ్ద ప్రయాణం' పుస్తకావిష్కరణ

## పుస్తకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్


వార్త మిర్రర్, మల్కాజిగిరి :తెలంగాణ భాష సంస్కృతిక శాఖ మరియు సాహితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శ మహిళ ఎక్సలెన్స్ జాతీయ పురస్కార అవార్డు గ్రహీత, కవయిత్రి శ్రీలత దావన్ రచించిన 'నిశ్శబ్ద ప్రయాణం' పుస్తకాన్ని శనివారం రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ , తెలుగు భాష సాంస్కృతికశాఖ సంచాలకులు ఏనుగు నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీలత దావన్ తన లోని వేదనని భావోద్వేగంతో రాసిన కవిత చాలా చక్కగా ఉందని పేర్కొన్నారు. సామజిక వ్యవస్థలో స్త్రీలకు సరైన స్థానం కల్పించాలని తాను రాసిన పుస్తకం అభినందనియమని తెలిపారు. సమాజం లో మహిళలకు సరైన గుర్తింపు లభించినప్పుడే సమాజం బాగుంటుందని అన్నారు. ఈ పుస్తకం ద్వారా మహిళలో దాగి ఉన్న మానసిక వేదన ని బయటపెట్టిందన్నారు. శ్రీలత దావన్ భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించి మరింత రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి యు తెలుగు శాఖ అధ్యక్షులు పిల్లలమర్రి రాములు,కుసుమ రాధా,చిలుక భాస్కర్, గిన్నారపు ఆదినారాయణ, డాక్టర్ సుదర్శన్ బాలబోయిన, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




## మదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - సీనియర్ న్యాయవాది వెంకట్ గౌడ్

కల్వకుర్తి మార్చి 14 వార్త మిర్రర్ ప్రతినిధి:-మదక ద్రవ్యాల నియంత్రణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని సీనియర్ న్యాయవాది, కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ గౌడ్ అన్నారు.కల్వకుర్తి బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్‌లో కెటిసిపిఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగో రోజు క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం వెంకట్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవాళి భవిష్యత్తుకు పెను సవాల్‌గా మారిన డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టడానికి యువత క్రికెట్ ద్వారా అవగాహన కల్పించడం అభినందనీయమని తెలిపారు.వెంటనే, భవిష్యత్తులో రాష్ట్రాన్ని డ్రగ్ రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీనియర్ న్యాయవాది వెంకటేష్, న్యాయవాదులు ఎముక జంగయ్య, మల్లేష్ మాట్లాడుతూ..ఉగ్రవాదం కన్నా డ్రగ్ మహమ్మారి ఎక్కువ ప్రమాదకరమైందని, దీనిని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ఎదుర్కోవాలని చెప్పారు.యువతను మోసం చేసే కుట్రలను గుర్తిస్తూ, డ్రగ్ వల్ల అనారోగ్యం, జీవిత నాశనం మొదలైన సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో యువతలో సామాజిక స్పృహను కల్పించడం ముఖ్యమని గుర్తు చేశారు.క్రీడాకారులకు న్యాయవాది ఎముక జంగయ్య ఎనర్జీ డ్రింక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, కెటిసిపిఎల్ ఆర్గనైజర్లు రాజు, షఫీ, ఏ. ప్రవీణ్, కృష్ణ భాను మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



## కొండాపూర్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు..

## పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు....

కొండాపూర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లా ఉద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో మార్తాండ నగర్ లో శనివారం రోజు ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ పార్టీకి స్థానిక నాయకులతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు, కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, బొబ్బ నవత రెడ్డి, సీనియర్ నాయకులు అదర్స్ రెడ్డి, కలిదిండి రోజా, రవి యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, వాలా హరీష్ రావు, రవీందర్ యాదవ్, పొట్ట నరేందర్ యాదవ్, మమత, రామక్రిష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి, మాజిద్, సంతోష్ నాయుడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం

## బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

కల్వకుర్తి, ఊర్కొండ మార్చి 14, వార్త మిర్రర్ ప్రతినిధి:- గ్రామాల అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. ఊర్కొండ మండలం, ఊర్కొండపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి కోసం పాలమూరు ఎంపీ డీకే అరుణ నిధులతో గ్రామాలు,తండాలోని సిసి రోడ్లను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం పీఎం కిసాన్, గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యాల కోసం ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన,పేదలకు గృహాలు కల్పించేందుకు ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన,ఉచిత గ్యాస్ కనెక్షన్ల కోసం ఉజ్వల పథకం, వంటి పథకాలు గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు.బీజేపీ ప్రభుత్వంతోనే పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని ఆయన అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడేలా రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి అవసరాల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, సర్పంచ్ మేకల మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు రూ.. 950 కోట్లతో డబల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం

## హయత్ నగర్ లో రూ. 10 కోట్ల తో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఎల్బీనగర్ 14 మార్చి ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు రూ. 950 కోట్ల వ్యయంతో డబల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టనున్నామని, త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించనుందని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హయత్ నగర్ లోని సాయిబాబా గుడి చౌరస్తా నుంచి జి స్కూల్ వరకు రూ.10 కోట్ల తో చేపట్టనున్న పాత నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డిల తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రం తో పాటు హైదరాబాదు నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తూ రాష్ట్ర పురోగతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలని అందిస్తూ అభివృద్ధిలో దూసుకుపోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, తాజా



మాజీ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, గజ్జి భాస్కర్ యాదవ్, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణ, మల్ రెడ్డి యాదిరెడ్డి, భీమిడి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ టెక్నో హై స్కూల్‌లో సంస్కారాలకు ప్రాధాన్యం"






కల్వకుర్తి మార్చి 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని వికాస్ టెక్నో హై స్కూల్‌లో సంస్కార వికాస సాధన యోగ విజ్ఞాన శిబిరం సందర్భంగా తల్లిదండ్రులు, గురువులకు పాదపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య రమేష్ గురూజీ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సంస్కారం ఎంతో ముఖ్యమని, చదువుతో పాటు నైతిక విలువలు, పెద్దల పట్ల గౌరవం, తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలు పెంపొందించడం అవసరమన్నారు. విద్యార్థుల్లో మంచి లక్షణాలు పెంపొందించేందుకు యోగ విజ్ఞానం ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులు, గురువులకు పాదపూజ చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు పిల్లలు పాదపూజ చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వికాస్ టెక్నో హై స్కూల్ కరస్పాండెంట్ టి. వెంకటేశ్వర్లు, జి. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ఎన్. రాఘవాచారి, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, కావలి కుమార్, శ్రీను, భవాని, అపర్ణ, నిహారిక, మహాలక్ష్మి, రాజలక్ష్మి, శృతి, మహమ్మదీ, శ్రావణి, టీనా తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 14



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఆదివారం రోజున శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.శనివారం రోజున బ్రహ్మోత్సవాలలో భాగంగా 14-3-26 శనివారం రోజున ఉదయం 5-00 లకు సుప్రభాతం, 8-00 లకు గణపతి పూజ, 8-30 ని లకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం మరియు సహస్రనామ పుష్పార్చన ఉదయం 9-30 ని లకు ధ్వజారోహణం మరియు హోమాము. మధ్యాహ్నం 1-00 గంటకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి ఎలక రాజునాగరాజు, (మల్లేష్ )సహాయ కార్యదర్శి ఉప్మాగుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి తూర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,సంస్కృతిక కార్యదర్శులు తొర్పునూరి మల్లేష్ గౌడ్,గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు నకిరేకంటి శ్రీశైలం,ఉదరి మారయ్య ఉదరి యాదయ్య, చెవగోని మహేష్, జక్క జక్కర్తి శేఖర్, నల్ల



పర్వతాలు,ఉయ్యాల పల్లవి, గంగిరెడ్డి నాగలక్ష్మి, గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి,బత్తుల శ్రీశైలం గౌడ్, మంచి కంటి భాస్కర్ గుప్తా,గుజ్జల సురేందర్ రెడ్డి, అన్నెమోని గోవిందరాజు, ధర్మకర్తల మండలి బత్తుల విప్లవ్, కాసుల వెంకటేష్, బాల్యం వెంకటాచలపతి, నల్ల గణేష్, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కిష్టంపేట లో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 14పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని, వారు ప్రజలకు చేస్తున్న సేవ అభినందనీయమని కిష్టంపేట సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ఎం.ఎల్.హెచ్.పి వారు హెల్త్ క్యాంప్ నిర్వహించి గ్రామ పంచాయతీ పారిశుద్ధ సిబ్బంది కి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్, వార్డు సభ్యులు కొమురవెల్లి శరత్, మ్యాకల పురుషోత్తం, కార్యదర్శి వేణుగోపాల్, నాయకులు సిరిపురం సత్తయ్య, జోగినిపెల్లి సత్తయ్య, తిరుమల శంకర్, డాక్టర్ సుప్రియ ఏ ఎన్ ఎం బి.జ్యోతి , మద్దెల లావణ్య, నక్క అన్నపూర్ణ, ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు..



# దేశాన్ని ఏకం చేసేదే మన సంస్కృతి

## ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి సభ్యులు దక్షిణామూర్తి.

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మార్చి 14:



కులం, మతం, భాష, వేషం ఏదైనా మన సంస్కృతి ఒకటేనని భారతదేశాన్ని ఏకం చేసే మన భారతీయ సంస్కృతినీ కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్రీయ స్వయంసేవక సంఘం తెలంగాణ ప్రాంత కార్యకారిని సభ్యులు బూర్ల దక్షిణామూర్తి అన్నారు. ఆర్ఎస్ఎస్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉగాది ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ స్వయం సేవకులు పూర్ణ గనవేశతో నగరంలో పథసంచలనం నిర్వహించారు. గీత విద్యాలయం నుండి ఒక వాహిని, హనుమాన్ వాడ బీరప్ప టెంపుల్ నుండి మరోవాహిని పథసంచలనం నిర్వహిస్తూ తాసిల్ చౌరస్తా వద్ద ఒకటిగా కలిసిపోయి విద్యానగర్ రామాలయం వరకు చేరుకన్నారు. దారి పొడవున మహిళలు భగవద్వజానికి పూలు చల్లి స్వాగతం పలికారు. అనంతరం విద్యానగర్ రామాలయ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ఓరుగంటి నితిన్ రావు పాల్గొనగా ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్, జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, నగర సంఘచాలక్ పురుషోత్తం పాల్గొన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ ఎన్నో వేల సంవత్సరాల గొప్ప చరిత్ర కలిగిన భారతదేశాన్ని మన అనైక్యత కారణంగా విదేశీయులు పరిపాలించారన్నారు. దేశానికి ఎప్పుడు ఆపద కలిగినా మహనీయులు జన్మించి దేశాన్ని కాపాడారని తెలిపారు. గ్రీకులు, హునులు, కుషానులు, శకులు, మొగలులు, ఆంగ్లేయులు తదితర విదేశీయులను ఎదిరించి శాలివాహనుడు, విక్రమాదిత్య మహారాజు, రాణా ప్రతాప్ శివాజీ లాంటి మహావీరులు మన దేశాన్ని కాపాడారని తెలిపారు. రామకృష్ణ పరమహంస, దయానంద సరస్వతి, వివేకానంద, శంకరాచార్య లాంటి వ్యక్తులు సనాతన హిందూ ధర్మాన్ని కాపాడారని వివరించారు. సంస్కృతి ఎంత గొప్పదైనా దానిని కాపాడుకునే సమాజం లేనట్లయితే ఆ దేశం మనుగడ అసాధ్యమని, దీనిని దృష్టిలో పెట్టుకొని డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని 100



సంవత్సరాల క్రితం ప్రారంభించాడని వివరించారు. ప్రతిరోజు ఒక గంట సేపు శాఖా కార్యక్రమాల ద్వారా వ్యక్తి నిర్మాణ కార్యాన్ని ఆర్ఎస్ఎస్ చేపడుతుందన్నారు. ఆర్ఎస్ఎస్ ద్వారా శిక్షణ పొందిన ఎంతోమంది స్వయం సేవకులు సమాజంలోని అన్ని జీవన రంగాల్లో తమ ప్రభావాన్ని చూపుతూ ఈ దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.ఒకప్పుడు హిందువులు ఒక్కటిగా కలిసి ఉండే పరిస్థితి ఉండేది కాదని 100 సంవత్సరాల ఆర్ఎస్ఎస్ కృషి వల్ల నేడు లక్షలాది హిందువులు గర్వంగా తాము హిందువునని చెప్పుకుంటున్నారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ చేపట్టే సేవా కార్యక్రమాల ద్వారా సంఘాన్ని వ్యతిరేకించే వారు సైతం సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. ఆర్ఎస్ఎస్ ను పూర్తిగా వ్యతిరేకించిన మొదటి ప్రధాని నెహ్రూ చైనా యుద్ధంలో భారత సైన్యానికి ఆర్ఎస్ఎస్ అందించిన సేవలకు గుర్తింపుగా 1963 జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్వయం సేవకులను ఆహ్వానించారని గుర్తు చేశారు. అంటరానితనం, ఉచ్చ, నీచ, బేధ భావం సంఘంలో లేవని అందరూ సమానం అనే భావన ఆర్ఎస్ఎస్ లో ఉంటుందనే విషయాన్ని డాక్టర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ సంఘ శిబిరాలను సందర్శించడం ద్వారా తెలుసుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు నిత్య శాఖలో పాల్గొని దేశం కోసం, ధర్మం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణానికి చెందిన 500 మంది గణ వేషధారి స్వయం సేవకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఉగాది పచ్చడిని స్వీకరించారు.